ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 29 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06

## పల్లా వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నేతలు

ప్రజాపక్షం/దేవరకొండ : సిపిఐ జాతీయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన మాజీ ఎంఎల్‌ఎ కామ్రేడ్ పల్లా వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, దేవరకొండ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాపక్షం/రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన గొర్ల రవి గుండెపోటుతో మృతిచెందగా అతని కుటుంబసభ్యులను మన ఆపద్బాంధువులు ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబసభ్యులకు 25కేజీల బియ్యం 14రకాల నిత్యావసర సరుకులు అందచేయడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు నీలం శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేటికి 5వేల కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందన్నారు. 800 మంది సభ్యుల సహకారంతో 15 కుటుంబాలకు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి పేదలకు ఉపాది కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నోముల యాదగిరి, వేముల సైదులు, మేడి పృద్వీ, బాషపాక వంశీ, నల్ల నవీన్‌కుమార్, గొర్ల బుచ్చమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు భగత్‌సింగ్

### నేటి విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

### ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి



ప్రజాపక్షం/దేవరకొండ : భారత స్వతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి భారత యువతకు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ అని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో షాహిద్ భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఆధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పునూతల వెంకటయ్యలు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగంగా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. జలియన్ వాలాబాగ్ దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు. సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాడు. హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు. నేటి విద్యార్థులు, యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఆనాటి వారి త్యాగాలను నేటి కేంద్ర ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తుందని, విద్యను సైతం కాషాయికరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. మత చాందస వాద విధానాలు సామ్రాజ్యవాద దోపిడీ పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పుకోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొగిళ్ల వెంగ్గలయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్,నాయకులు శేఖర్ రెడ్డి, లాలయ్య, కిష్టయ్య, వెంకటయ్య, కిరణ్, అరవింద్ తదితరులు ఉన్నారు.



## ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

★ప్రాజెక్టుకు 5 లక్షల క్యూసెక్కుల పైన ఇన్‌ఫ్లో

★ 20 అడుగుల ఎత్తు లేసిన ప్రాజెక్టు గేట్లు

ప్రజాపక్షం/నందికొండ : శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు భారీ స్థాయిలో వరద ప్రవాహం కొనసాగుతూ ఉండటంతో అధికారులు ప్రాజెక్టు 2 గేట్లను 20 అడుగులు24 గేట్లను 15 అడుగుల మేర పైకి లేపి 545884 క్యూసెక్కుల నీటిని కేవలం క్రస్ట్ గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 588824 క్యూసెక్కుల వరద నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతూ ఉండటంతో వెంటనే అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు 2 గేట్లను 20 అడుగుల మేర పైకి లేపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మొత్తం ఇన్‌ఫ్లోగా 588824 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉంటే అంతే మొత్తాన్ని మొత్తం అవుట్ ఫ్లో గా దిగువకు విడుదల చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమి పూజ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్కారం గ్రామంలో కుర్ర లింగమ్మ, రావుల యల్లమ్మ, బొల్లెద్దు రేణుక లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నేరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందిగా అమలు చేస్తోందని, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ద్యేయమని అన్నారు. పేద ప్రజల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వడం చరిత్రలోనే మొదటిసారి అని వాటిని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన నియోజకవర్గంకు 3500 ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆనాడు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది మధ్యలో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఇచ్చారని, మళ్లి ఇన్నాళ్లకు నేడు రేవంత్‌రెడ్డి ఇస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పేదలకు 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు బరోసా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకుని వారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావదిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాందించిన వారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏ ఒక్క హామీ నేరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చే మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. ఐదేళ్లు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని, మీరు ఎందుకు తొందరపడుతున్నారని అన్నారు. గ్రామంలో 31 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా అడిగితే నాకు చెప్పండని వారి సంగతి నేను చూసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ యువతకు ఆదర్శం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శమని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12 ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి యువతకు స్ఫూర్తిగా నిచ్చిన యోధుని కొనియాడారు. దేశభక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అన్నారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించి 23 ఏళ్ళ వయస్సులోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిపి ఉరితీయబడ్డారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావిత విప్లవకారుల్లో అగ్రగణ్యుడని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే ఆయనకు నేటి తరం అందించే నిజమైన నివాళి అన్నారు. యువత డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని పులుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్, ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నరసింహ, పాకాలపాటి రాజు, రావుల శీను, శెట్టి నరసింహ కంబాల రాజు, సంఘీ అరవింద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పది రోజులు వృత్తి విద్యపై శిక్షణ



**ప్రజాపక్షం/వేములపల్లి:** వృత్తి విద్యపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్పెషల్ శిక్షణ ఇస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీనా సుజాత అన్నారు.ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు తెలిపారు. వృత్తి విద్య పట్ల అవగాహన కొరకు ఈ దసరా సెలవుల్లో మిర్యాలగూడలో ఎంబిఏ మార్ట్, సూపర్ మార్కెట్ షాపులలో ఇంటర్న్‌షిప్ నిర్వహించామన్నారు. సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింతగా పెంపొందే అవకాశం ఉంటుందని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులు వృత్తివిద్య పై అవగాహన కలిగి ఉండాలని10 రోజులు పాటు వృత్యంతర శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ కూడా ఇవ్వబడతాయని అన్నారు. ఆమె వెంట ఒకేషనల్ టీచర్ రమేష్ ఉన్నారు.

## కన్నుల పండుగా దుర్గమ్మకు బోనాలు



**ప్రజాపక్షం/హాలియా:** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి దుర్గమ్మకు ఊర బోనాల ఉత్సవాన్ని ఇబ్రహీంపేట గ్రామంలో కన్నుల పండువగా చేపట్టారు. గ్రామంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మకు ఊర బోనాల ఉత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి దుర్గమ్మకు బోనాలను సమర్పించారు. గ్రామంలోని పలువురు మహిళలు దుర్గమ్మకు బోనమెత్తి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు గ్రామంలో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మ ఉత్సవాలను వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్సాహంగా ఉత్సవాలను చేస్తున్నారు.

## గ్రూప్-1 ఫలితాల్లో సత్తా చాటిన యవతి

**ప్రజాపక్షం/నందికొండ:**ఏదైనా సాధించాలనే తపన,పట్టుదలతో పాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని సాధించవచ్చని నందికొండ మునిసిపాలిటీ హిల్ కాలనీకి చెందిన అలుపురి దీపిక నిరూపించింది. ఇటీవల టిజిపిఎస్‌సి ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో దీపిక ఆడిట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది.గతంలో టిజిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్1 పరీక్షలో తన సత్తా చాటి ఈ ఉద్యోగం సాధించింది. దీనితో కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణవాసులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.తండ్రి అలుపురి శ్రీనివాస్ స్థానిక ఎస్ఈ కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తుండగా తల్లి గృహిణి.

## గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వరయలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ద్వారా పట్టణంలో గౌడ సంఘం భవనానికి రూ.50లక్షలు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెయిన్ ఛైర్మన్ పొలగాని వెంకటేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలో సర్వాయి పాపన్నగౌడ భవన నిర్మాణం కోసం రూ.50లక్షలు మంజూరు చేస్తామని హామి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్‌గౌడ్, చౌగాని వెంకన్న, చౌగాని యాదగిరిగౌడ్, పందిర్ల గురుమూర్తి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, రాములుగౌడ్ తదితరులు ఉన్నారు.

## దుర్గామాత అభిషేక ఉత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



ప్రజాపక్షం/నలగొండ టౌన్ : దేవిశరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని రాకేష్ కాలనీ దుర్గామాత విగ్రహం వద్ద నిర్వహించిన అభిషేక ఉత్సవంలో మాజీ మంత్రి గుంటకండ జగదీశ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల రమాదేవి భూపాల్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి అమ్మవారి, తీర్థ ప్రసాదాలు శేష వస్త్రన్ని, అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఓ మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, రవీందర్రావు, కొండూరుసత్యనారాయణ, యాటజయప్రదరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏసిపి తనయుడు డిఎస్‌పి



**ప్రజాపక్షం/హాలియా:** మొన్న ప్రకటించిన గ్రూప్ వన్ ఉద్యోగాలలో ఏసిపి తనయుడు 30వ ర్యాంకు సాధించి డిఎస్‌పిగా ఎంపికై కన్నవారి కలలను తీర్చిన తనయుడయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం ఒక స్వప్నంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో గ్రూప్ వన్ ఉద్యోగం సాధించడం అంటే కత్తి మీద సామే అని చెప్పాలి. సివిల్స్ సర్వీసెస్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చేస్తున్న కృషిలో మొదటగా గ్రూప్ వన్ ఉద్యోగం సాధించాడు బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో 30వ ర్యాంక్ సాధించి డిఎస్‌పిగా ఎంపికయ్యాడు. ఈ క్రమంలో మొన్న శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నట్లు వారి తల్లి తండ్రులు బుసిరెడ్డి రవీందర్ రెడ్డి గీత తెలిపారు. ఈ సందర్భంగా శాంతన్ కుమార్ రెడ్డి తండ్రి రాచకొండ స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బుసిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు డిఎస్‌పిగా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు గౌతమ్ మోడల్ స్కూల్, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు శ్రీ చైతన్య స్కూల్లో 98 శాతం మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ 99 శాతం మార్కులతో హైదరాబాదులో బీటెక్ ఎన్ఐటి 88 శాతం మార్కులు సాధించి సూరత్ (గుజరాత్) లో పూర్తి చేసాడని తెలిపారు. 2020 బీటెక్ పూర్తి చేసి ఒక సంవత్సరం ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ కోసం ప్రిపేర్ అయ్యి డీఎస్పీగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని చెప్పారు. శనివారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడని తెలిపారు.డిఎస్‌పిగా శాంతన్ కుమార్ రెడ్డి ఎన్నికవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బంధువులు, స్నేహితులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నవ తరానికి స్ఫూర్తి ప్రధాత విప్లవీరుడు భగత్‌సింగ్




**ప్రజాపక్షం/గుండాల:**భారత దేశ ముద్దు బిడ్డ, చైతన్యానికి మారుపేరు నవ తరానికి స్ఫూర్తి విప్లవీరుడు భగత్ సింగ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బద్దుల శ్రీను భగత్ సింగ్‌" చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగంగా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. ధైర్యాలనికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్‌సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పులి నర్సయ్య తదితరుల పాల్గొన్నారు.

## కాపుగల్లులో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారి మండపం వద్ద వందలాది మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. దుర్గమాత అశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, పాడి పంటలతో, సిరి సంపదలో ఉండాలని ప్రముఖ వ్యాపార వేత్త, బిఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు 250 చీరెలు పంపిణీ చేశారు. గ్రామానికి సేవ చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** శ్రీకనకదుర్గా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బత్తుల ఉషయ్య లు అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని 13 వ వార్డు లో ఏర్పాటు చేసిన శ్రీ కనదుర్గా దేవి మండపంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. శ్రీకనకదుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెనుండి ఢిల్లీకి చేరిన పల్లా పయనం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** సిపిఐ జాతీయ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లా వెంకట రెడ్డికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు తిరుగండ్లపల్లి సిపిఐ నాయకులు ఎలిమినేటి కార్తీష్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మనం స్వచ్ఛంద సంస్థ అన్నదానం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండల కేంద్రం లో నిత్యం బాటసారులకు అన్న దానం చేస్తున్న మనం స్వచ్ఛంద సంస్థ 395 రోజులకు దిగ్విజయంగా చేరుకుంది. ఆదివారం జగన్నాథ్ కురిమిళ్ల జన్మదినం ను పునస్కరించుకుని బాటసారులకు తల్లి దండ్రులు లక్ష్మణ్ దంపతులు ఈ సంస్థ ద్వారా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసిన లక్ష్మణ్ మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని, సామాన్యులకు వీలుకాదని,ఇట్టి కార్యక్రమం చేపట్టాలంటే ఎంతో తపసాక్తి ఉండాలని మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దైద నాగరాజునూ అభినందించారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమంకు ప్రతి ఒక్కరు సహకరించి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కురిమిళ్ల లక్ష్మణ్ దంపతులు, కుటుంబీకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లెంలో ఘనంగా హోమం

**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి పూజాకార్యక్రమంలో భాగంగా ఆదివారం 7రోజు మహాచండీ దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యే పూజలు నిర్వహించి దుర్గా హోమం చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి వెంకట్‌రెడ్డి మంజుల, కొడతం కిరణ్ కుమార్ రెడ్డి ప్రణతి ,పిన్నింటి భిక్షంరెడ్డి చంద్రకళ , కొత్త మోహన్ రెడ్డి పద్మమ్మ దంపతులు , బొబ్బల మనోహర్‌రెడ్డి సంధ్యారాణి ,పిన్నింటి నరేందర్‌రెడ్డి ,నర్సిరెడ్డి, ముక్కముల రాజు, దిలీప్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/డిండి:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు డిండి మండల కేంద్రం మీదుగా అచ్చంపేట జనగర్జన సభకు వెళ్తున్న సందర్భంగా శనివారం డిండి మండల కేంద్రంలో కేటీఆర్‌ను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



## దుర్గమాత అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దుర్గమాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ లు అన్నారు. ఆదివారం దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 5వ వార్డులో వస్త్రంతండాలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజదఅలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల సునీల్‌రెడ్డి, మద్దెబోయిన శ్రీనివాస్, బైరు శైలేందర్‌గౌడ్, మద్దెబోయిన తిరుమల్, జావేద్, కొత్తపల్లి వెంకన్న, శంకర్‌నాయక్, వినయ్‌వర్మ పాల్గొన్నారు.



## శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ అందజేసిన తొర్ర విష్ణు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రం లోని శివాజీ యువజన మండలి కార్యాలయానికి తొర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు ఫర్నిచర్ అంద జేశారు. శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో తొర్ర విష్ణును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్య క్షులు కోరే మల్లేష్, సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను, ఎలగందుల శ్రీను, కోరే వెంకన్న, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, మురారిశెట్టి వెంకన్న, తవిటి వెంకన్న, సాధు కార్తీక్, కోరే మహేష్, పంజాల వివేకానంద, పంజాల రాజు, నాతి వినయ్, కోరే హరీష్, లోడి ప్రదీప్, ప్రమోద్ పాల్గొన్నారు.



## నవరాత్రుల సందర్భంగా అన్నదానం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శ్రీ దేవి నవరాత్రోత్స వాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఆదివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో గల 18, 28 డివిజన్లలో శ్రీ గణేష్ సీతారామ శ్రీ దేవి ఉత్సవ కమిటీ ముస్తఫానగర్, శ్రీ సాయి భవాని ఉత్సవ కమిటీ ప్రకాష్ నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్, మదూరి ప్రసాద్, పసుపులేటి వెంకటే శ్వరరావు, గజ్జల వెంకన్న, బాలు, ముత్యాలు, నర్సిం హారావు, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొ న్నారు.

# ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవిశర న్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు స్వామి వారికి తెల్లవారుజామున పంచామృతములతో తిరు మంజన స్నాపనం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు ఆధ్వ ర్యంలో విశేష అంకరణలు సహస్రనామార్చ నలు, కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరి స్తున్నారు. భక్తులు గోవింద గోవింద నామస్మ రణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగు తుంది. దసరా ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయంలో విద్యుత్ దీపాలకంరణలతో అలంకరించారు. ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవ ర్తుల సంకర్షణాచార్యులు, శ్రీహరి ఆచార్యులు, పణి కుమార్ ఆచార్యులు, కార్యనిర్వాహణధికారి శ్రీనివా సరెడ్డి, శరత్‌చంద్ర, సైదులు, వెంకన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నవ్వుల జల్లు వేణుమాదవ్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడలోని తెర సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వుల రేడు, సినీ హాస్యన దులు నంది అవార్డు గ్రహిత వేణుమాదవ్ జయంతి వేడుకలను తెర కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెర సాంస్కృతిక కళామండలి వ్యవ స్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లా డుతూ తన చేష్టల ద్వారా, హాహా భావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శ నలు ఇచ్చి అందరిని రంజిపజేశార. రంగస్థలంపై అలాగే సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న వ్యక్తి వేణుమాదవ్ అని తన మిమిక్రి కళ చేత రాష్ట్ర వ్యాప్తంగా కొన్నివేల ప్రదర్శ నలు ఇచ్చి కళాప్రీయుల చేత శభాష్ అనిపించుకు న్నారు. ముఖ్యంగా సింహాద్రి, లక్ష్మి , దిల్, చత్రపతి, తొలిప్రేమ, లాహరి లాహరీ లాహరీలో, సింహ లాంటి సినిమాలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విం చారు. బౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ నటన ద్వారా సజీవంగా ఎప్పటికీ ఉంటారు. తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య మాట్లాడుతూ వేణుమాదవ్ కోదాడలో అందరివాడుగా కలిసి ఉండే వారిని, సినిమా రంగంలో ఎంత బిజిగా ఉన్నప్పటికీ కోదాడని మరిచి పోలేదని, రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు కోదా డలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేక రించి ఆనాటి ముఖ్యమంత్రి రోషయ్యకు అందించా రని, కార్గిల్ అమరులకోసం నిధి సేకరించారని, కోదాడలో పచ్చదనం, పరిశుభ్రత, హరితహారం లాంటి సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యపర్చారని అన్నారు. ఈ కార్యక్ర మంలో షేక్ మీరా, షేక్ ఫీర్‌సాహెబ్, పాలూరి సత్య నారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లాపాటి వీరా రెడ్డి, గుండెల సూర్యనారాయణ, షేక్ యాకుబ్, ఓరు గంటి శ్రీనివాసరెడ్డి, బుడిగెం నరేష్, పెద్దినేని రామా రావు, కోలా శ్రీనివాసరావు, తిరూప్, మచ్చ ఉపేం దర్, కందిబండ ఉపేందర్‌రావు, ప్రభాకర్‌రావు, సతీష్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-ఏఎంసి ఛైర్మన్ హన్మంతరావు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్థానిక సంస్థల ఎన్ని కల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాల యంలో రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని మండల కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యరగర్ల హన్మంతరావు మాట్లాడుతూ రఘునాథ పాలెం మండల అభివృద్ధే ధ్యేయంగా ఇచ్చిన మాట మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ. 300 కోట్ల నిధులను కేటాయించారన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, సాగునీటిని అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి చెరువులకు నీటిని నింపారన్నారు. మండల అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు కేటాయి స్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృత జ్ఞతగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలి పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మండలంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటే శ్వర్లు, నాయకులు దేవ్‌సింగ్, రామ్మూర్తి నాయక్, బండి వెంకన్న, బండి నాగేశ్వరరావు, నగేష్, లక్ష్మణ్, సుధాకర్, సిద్దయ్య, రామునాయక్, జంపా నాయక్, జోనబోయిన పాపయ్య, సుధీర్, ప్రేమ్ కుమార్, మహేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి మంత్రి తుమ్మల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారికి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి తుమ్మల



నాగేశ్వరరావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ శారద విద్యా నిలయంలో 2014 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకున్నారు. అలనాటి పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వై. మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాసేపు ఆట,పాటలతో ఆనందంగా గడిపి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మైమర చిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్‌రెడ్డి, సత్య నారాయణ, శ్రీను, ఆంజనేయులు, ఇమ్రాన్, కవిత, రజిత, లక్ష్మి , పూర్వ విద్యార్థులు జగన్, హరీష్, రామాంజనేయులు, మౌనిక, చందన, అనూష, నాగరాజు, గోవింద్, ఏడుకొండల్, ప్రభు, తార్ సింగ్, నరేష్, పవన్, చెన్నకేశవులు, బి. నాగరాజు, సతీష్ తదిత రులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు సమున్నత స్థానం కల్పించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో మండల పరిధిలోని ఎస్సీలకు సమున్నత స్థానం కల్పించాలని పెండ్లీపాకుల ఎస్సీ నాయకుడు పేర్ల జితేందర్ ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన సమాచారం ప్రకారం మండల పరిధిలో 9 ఎంపిటిసి స్థానాలు ఉంటే అందులో ఒక్కటి కూడా ఎస్సీలకు రిజర్వే షన్ కల్పించకపోవడం దారుణం అని అన్నారు. 27 సర్పంచ్ స్థానాలు ఉంటే కేవలం 3 సర్పంచ్ స్థానాలను ఎస్సీలకు కేటాయిం చడం ఆశ్చర్యకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం 15 శాతం రిజర్వేషన్లు ఎస్సీలు పొందుతుండగా మండల అధికారులు ఈ విషయాన్ని విస్మరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండల జనాభాలో రెండవ స్థానంలో ఉన్న ఎస్సీలకు రాజకీయంగా తగిన స్థానాలు కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్సీలంతా ఐక్యంగా ఉద్య మిస్తామని తెలియజేశారు.



## గెలుపు కోసం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి

**బీసు చందర్ గౌడ్**

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** పల్లెర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నిక లలో పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కోసం నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కోరే బిక్షపతి జిల్లా నాయకులు మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల సెక్రె టరీ జనరల్ గడ్డం దశరథ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గానగాని మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, వండిపెట్టి మహేందర్ రెడ్డి, లోడి రాజేందర్ గౌడ్, మేడి లక్ష్మి రామ లక్ష్మయ్య, మంగ శ్రీనివాస్, జలపాల శేఖర్, అంబోజు నాగయ్య, నిమ్మరెడ్డి అశోక్ రెడ్డి, దండు ప్రసన్న, యాట వెంకన్న, దండు మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన సందడి..!



**-పార్టీలు సన్నాహాక సమావేశాలు**
**-అభ్యర్థుల ఎంపికపై కసరత్తు**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రకటించడంతో గ్రామాల్లో సందడి మొదలైంది. రాజకీయ పార్టీలు సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తూ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించారు. రఘునాథపాలెం మండలంలో జెడ్పిటిసి స్థానం బిసికి, ఎంపిపి స్థానం జనరల్‌కు కేటాయించారు. అదేవిధంగా సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకు సంబంధించి కూడా రిజర్వేషన్లు ప్రకటించారు. 2019లో ఉన్న రిజర్వేషన్ స్థానాలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు గతంలో ఉన్న రిజర్వేషన్లు కాకుండా కొత్త రిజర్వేషన్లు వచ్చాయి. దీనితో గతంలో సర్పంచ్‌గా, ఎంపిటిసిగా పనిచేసిన వారు మరల పోటీ చేసే అవకాశం లేకుండాపోయింది. రిజర్వేషన్ల ప్రకటన తర్వాత గ్రామాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపిన ఆశావాహులకు నిరాశలకు లోనయ్యారు. ఊహించనివిధంగా గ్రామాల్లో రిజర్వేషన్లు ప్రకటించడంతో ఇప్పుడు రాజకీయ పార్టీలు కొత్త అభ్యర్థులను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంపిపి స్థానం జనరల్‌కు కేటాయించారు. దీనికి సంబంధించి మండలంలో పంగిడి, రాంక్యాతండా ఎంపిటిసి స్థానాలను జనరల్‌కు కేటాయించారు. అక్కడ నుంచి పోటీ చేసి గెలిచే అభ్యర్థి ఎంపిపి అయ్యే అవకాశం ఉంది. ఆ స్థానాల్లో స్థానిక అభ్యర్థులు పోటీ చేస్తారో లేక ఇతర గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేస్తారో అన్నది తేలియాల్సి ఉంది. పార్టీ నిర్ణయిస్తే ఆ రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. జెడ్పిటిసి స్థానం బిసిలకు కేటాయించడంతో అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఇబ్బందికరంగా మారే పరిస్థితి నెలకొంది. ఇరు పార్టీల నుంచి పలువురు బిసి అభ్యర్థులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు. సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకు సంబంధించి గతంలో ఉన్న రిజర్వేషన్లు పూర్తిగా మారడంతో కొత్త అభ్యర్థులను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే గ్రామస్థాయిలో సన్నాహాక సమావేశాలను ఏర్పాటు చేసి నాయకులను సమన్వయపరుస్తూ అభ్యర్థి ఎవరైనా గెలుపు కోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మండల నాయకత్వంతో పాటు ప్రత్యేకంగా ఎంపిటిసి స్థానాలకు ఇంచార్జీలను ఏర్పాటు చేసి గెలుపు కోసం సన్నాహాకాలు మొదలుపెట్టారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కూడా గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. ఇదిలా ఉండగా మండలంలో ఎక్కువ గిరిజన జనాభా ఉన్నప్పటికీ రిజర్వేషన్‌లో తగిన ప్రాధాన్యత కల్పించడం లేదంటూ గిరిజనులు ఆరోపిస్తున్నారు. పలు గ్రామ పంచాయతీల్లో అధికంగా గిరిజన జనాభా ఉన్నప్పటికీ ఎక్కువ స్థానాలు బిసిలకు కేటాయించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఒకట్రెండు కుటుంబాలు ఉన్న గ్రామాల్లో ఆ వర్గానికే రిజర్వేషన్ రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిపిఐ, సిపిఎం ఇతర పార్టీలు కూడా తమకు పట్టున్న గ్రామాల్లో గెలుపు కోసం సన్నాహాకాలు మొదలుపెట్టారు.కాంగ్రెస్, సిపిఐ మధ్య మండలంలో పొత్తు ఉంటుందా లేదా అన్నద తేలాల్సి ఉంది. రిజర్వేషన్లు ప్రకటించడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. నాయకులను, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

# పండగ పూటా పస్తులేనా..?

**-కార్మికులకు అందని వేతనాలు**
**-వెంటనే చెల్లించాలని డిమాండ్**





**ప్రజాపక్షం/కల్లూరుః** మున్సిపాలిటీ కార్మికులు రిసోర్స్ పర్సన్లుకు బతుకమ్మ, దసరా పండుగ సమీపిస్తున్న వేళ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు గత నాలుగు నెలలుగా వేతనాలందక పండగ పూట పస్తులేనా.. అంటూ వాపోతున్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి వేతనాలు అందక జీతాలు చెల్లింపులు జవాబుదారీ ఉండటం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మున్సిపాలిటీలో నిధులు కొరతతో అభివృద్ధి కుంటిపడిపోవడం ప్రభుత్వం రూ. 15 కోట్లు మంజూరు చేసి కాగితాలకే పరిమితమైనట్లు విమర్శలు వస్తున్నాయి. పండగ పూట కుటుంబాలు పిల్లలు పస్తులు ఉండటమే నని అటు ఇటు దిక్కులు చూస్తున్నారు. మున్సిపాలిటీలో వచ్చిన రాబడి నుంచి కనీసం ఒక్క నెల అయినా వేతనాలు అందించాలని అధికారులను కార్మికులు కోరుతున్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, పన్ను వసూళ్లు పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు మున్సిపాలిటీ తక్కువ వేతనంతో అభివృద్ధికి కృషి చేస్తూ వెట్టిచాకిరికి గురవుతూ మున్సిపాలిటీ అయితే వేతనాలు ఎక్కువ పనికి తగిన వేతనం వస్తది అని సంతోష పడితే నాలుగు నెలలు గడుస్తున్న నేటికీ వేతనాలు లేకపోవడంతో పూట గడవని పరిస్థితిలో దిక్కుతోచని పరిస్థితుల్లో కార్మికుల కుటుంబాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.100 మంది కార్మికులు కుటుంబాలు రోజువారి కుటుంబం గడవని పరిస్థితిలో ఉందని వాపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధి ద్వారా వీరికి బతుకమ్మ దసరా ఉత్సవాలను ఆదుకునేందుకు వేతనాలను అందించాలని కోరుతున్నారు. అదే విధంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లకు నాలుగు నెలలుగా అందరి వేతనాలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు రిసోర్స్ పర్సన్లు తెలుపుతున్నారు. మున్సిపాలిటీలో 17 సమైక్యలకు రిసోర్స్ పర్సన్లు సంఘాల సభ్యులకు రుణాలు తోపాటు వారు ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తూ ఉన్నారు. వారికి గాను వేతనాలు అందక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వివరిస్తున్నారు. మే 28వ తేదీ నుంచి గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి మెప్మాకు బదిలీ కావడంతో అప్పటినుంచి వీరికి వేతనాలు అందక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు రిసోర్స్ పర్సన్లు తెలుపుతున్నారు. గత నాలుగు నెలలుగా మునిసిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రిసోర్స్ పర్సన్లకు పాలు రంగాలలో పనిచేస్తున్న వారికి వేతనాలు అందక వెతలు పడుతున్నామని వివరిస్తున్నారు. అదే విధంగా ఉపాధి హామీలో పనిచేస్తున్న కనీసం కూలీలకు కూడా మూడు నెలలుగా రోజువారి వేతనం అందించకపోవడంతో కూలీలు పాట్లు పడుతున్నట్లు వివరిస్తున్నారు. వేతనాలు అందకపోయినా రోజువారి పనులు తప్పనిసరి చేస్తున్నామని ప్రభుత్వానికి దయ కనికరం లేకుండా పోతుందని కార్మికులు, కూలీలు వాపోతున్నారు. బతుకమ్మ, దసరా పండుగలకు ఉత్సాహంగా ఉల్లాసంగా కుటుంబంలో ఉండేందుకు పండుగలను జరుపుకునేందుకు వేతనాలు అందించి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/వైరాః** వైరా వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బోళ్ల గంగారావును కాంగ్రేస్ యువ నాయకులు ఆదివారం వ్యవసాయ మార్కెట్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పమ్మి అశోక్, జవ్వాజి నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, పిల్లలమర్రి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు ఆదర్శం తులసిదాస్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సామాజిక, ఆధ్యాత్మిక సేవలకు తులసిదాస్ ఆదర్శంగా నిలిచారని ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, విశ్రాంత పోలీస్ సంఘం నాయకులు వెంకట నారాయణ లు తెలిపారు. ఆదివారం కృషి భవన్‌లో పోలీస్ శాఖలో విశ్రాంత అడ్మినిస్ట్రేషన్ అధికారి జి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జెట్టి శ్రీకృష్ణ తులసిదాస్ అభినందన సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌జిపిఏటి సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో తులసిదాస్ చేసిన సేవలను కొనియాడారు. సామాజిక, ఆధ్యాత్మిక రంగంలో తులసిదాస్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. తులసిదాస్ సేవలను గుర్తించి ఇటీవల కీర్తిచక్ర పురస్కారంతో సన్మానించారని పోలీస్ అధికారుల సంఘం నాయకులు వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా తులసిదాస్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, విశ్రాంత పోలీస్ అధికారులు రాంబ్రహ్మాచారి, జనార్ధన్, చలపతిరావు, అక్తరున్నీసాబేగం, వెంకటనర్సమ్మ, బెల్లం రాధాకృష్ణ, కోట్యా, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయండి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మత్స్యకారులకు ఇచ్చే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలని ముదిరాజ్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు లేళ్ల లక్ష్మణ్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లేళ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. చెరువులు నిండుకుండలా ఉన్న ఇప్పటి వరకు చేప పిల్లలను పంపిణీ చేయలేదన్నారు. నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని వాటిని కూడా సకాలంలో అందించడం లేదన్నారు. చేప పిల్లలను కాకుండా ప్రభుత్వం వాటికి బదులు నగదును మత్స్యకారుల సొసైటీలకు నేరుగా బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/కల్లూరుః**మండలంలోని చిన్న కోరుకొండి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008, చదువుకున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం సుదూర ప్రాంతాలలో పలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడి ఉన్న వారు కుటుంబాలతో వచ్చి గతంలో చదువుకున్న పాఠశాలలో గురువులతో జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గుర్తుకు తెచ్చుకున్నారు. గ్రామాభివృద్ధికి అన్ని రంగాల్లో కృషి చేస్తున్న విశ్రాంత చీఫ్ ఇంజనీర్ గుజ్జు చిన్నపుల్లా దాస్, విశ్రాంత ఏఎస్ఐ కుమ్మరి రామారావు లను ఘనంగా సత్కరించారు. ఆనాటి గురువులైన హేమ సుందరి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, పద్మ, సీతక్క తదితరులకు జ్ఞాపికలను అందిస్తూ శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి విరాళాలను ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు.

# అజ్ఞానాన్ని తొలగించుకోవడమే దైవత్వం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** అజ్ఞానాన్ని తొలగించుకుని అన్యాయంపై పోరాడటమే దైవత్వమని పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్‌లో ఎవరు దేవుడు అనే అంశంపై బోధించారు. సాయం చేసిన మనుషుల గురించి దేవుడులా వచ్చాడని అంటుంటారని ఈ లెక్కన ఆపదలో ఉన్న వారికి సహాయపడే గుణమున్న ప్రతి ఒక్కరూ దేవుడేనన్నారు. ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు ఇతరుల మేలు కోసం స్పందించడమే దైవత్వమన్నారు. మానవ సమాజం ఒకరిపై ఒకరు ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడటంపై నిర్మింతమైందని కొండలరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎదుటి వారిని ద్వేషించడం, దోచుకోవడం అనే దానికి స్వస్తి పలకాలని ప్రేమించడం, సహాయ పడటం నేర్చుకోవాలన్నారు. ఉన్మాదం మనిషిలోని రాక్షతత్వాన్ని పెంపొందిస్తుందని దానిని వీడనాడటమే గొప్ప లక్షణమన్నారు. సిపిఎం డివిజన్ నాయకులు శ్రీను అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్‌లో సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు జొన్నలగడ్డ సునీత, కృష్ణవేణి, అప్పారావు, అప్పాచారి, మురళీ, బోయనపల్లి పున్నయ్య, చలమల కిషన్‌రావు, అజయ్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** దసరా పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. దసరా అంటే దశ అంటే పది అని రా అంటే నశింపజేయడం అని ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింపజేయడం అంటే జయించడమే దసరా అని కమిటీ అధ్యక్షులు సత్యం తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని భగవద్గీత ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి బాధ్యులు విజయ, సుజాత, ఉమేష్, వినురాధ, అరుణ, జయశ్రీ, మమత, దివ్య, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయండి



**-భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఘన నివాళి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశానికి నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని రూపొందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యకు తగిన ఉపాధి అన్నది పోయి అసలు ఉపాధే కరువైందని దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కోట్లాది మంది యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. భగత్‌సింగ్ 118వ జయంతిని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం నిరంతరం మననం చేసుకోవడంతో పాటు యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలన్నారు. 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా భావించిన భగత్‌సింగ్ యువతకు ఆదర్శం కావాలన్నారు. దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని నిరుద్యోగం, మత ఉన్మాదం, పెరుగుతున్న కార్పొరేటీకరణ, ఆర్థిక అంతరాలు ఇబ్బందికరంగా మారాయన్నారు.వీటిపై యువత పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలక వర్గాలు కేవలం ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయి తప్ప యువ శక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించడం లేదని రామకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వం రంగం వట్టిపోయి ప్రైవేటు రంగం దిన దిన ప్రవర్థమానమవుతున్న దశలో యువత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వలసలు పెరిగిపోతున్నాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వట్టిపోతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమరశీల పోరాటాలు మాత్రమే పరిష్కారం చూపగలవని రామకృష్ణ తెలిపారు. సమరశీల పోరాటాలకు యువతను సన్నద్ధం చేయడమే భగత్‌సింగ్‌కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మద్దోజు శ్రవణ్‌కుమార్, మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మామిడాల కిరణ్, ఆముదాల వెంకన్న, రఫీ, వీరబాబు, అజయ్, సూరి, ఖాసీం, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు

**- భగత్ సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి : ఏఐఎస్ఎఫ్**



**ప్రజాపక్షం/పాల్వంచ:** స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమకారుడు సర్దార్ భగత్‌సింగ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో ఆదివారం భగత్‌సింగ్ 118వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అజిత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాలతో రెండు పదుల వయసులో ఉరి కొయ్యను ముద్దాడిన యువ కిశోరం భగత్‌సింగ్ నేటి యవతరానికి స్ఫూర్తి అన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు.ఈ దేశంలో పుట్టి ప్రతీ బిడ్డకు సమసన విద్య అందాలంటే, ప్రతీ ఒక్కరికీ ఉపాధి అవకాశాలు రావాలంటే భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.బ్రిటీష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన భగత్‌సింగ్ తెల్లదొరలను గడగడలాడించారని అన్నారు. యన స్ఫూర్తితో విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించాలన్నారు. స్వంతంత్ర భారతదేశంలో పాలకులు యువతను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించటంలో పాలకులు ఘోరంగా విఫలం అవుతున్నారని మండిపడ్డారు. దీనితో యువత ఉపాధి లేక రోడ్ల వెంబడి తిరుగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వాల వైఖరిలో మార్పులేదని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్పించి ఆయన చరిత్రను భావి తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహసయ కార్యదర్శి గుండాల సృజన్, వినయ్, ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సబ్యులు రాజ్ కమల్, నాయకులు హేర్మాన్, కళ్యాణ్, మహేష్, వరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో...**


నేటి యువత ఒక్కొక్కరు దోపిడీని వ్యతిరేకించే భగత్‌సింగ్‌లు కావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హేరిక్రిష్ణలు అన్నారు. పాల్వంచలో ఆ సంఘం మాజీ నాయకులు పి. తులసీరామ్ అధ్యక్షతన భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి వి. సత్యవాణి, సిఐటియు పట్టణ కన్వీనర్ కే. సత్య, పట్టణ నాయకులు సులోచన, మాధవి, డివైఎఫ్ఐ నాయకులు విష్ణు, చైతన్య, లక్ష్మణ్, వెంకి, శ్రీను, మురళి, బాసర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ఖరారుతో కాంగ్రెస్‌లో పెరుగుతున్న పోటీ

**-సై అంటే సై అంటున్న నేతలు**



**ప్రజాపక్షం/వైరా:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు నేపద్యంలో వైరా మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిగా పోటీ చేసేందుకు ఆశావాహులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున పోటీపడుతున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రేస్ పార్టీ నేతలకు పోటీపడే కాంగ్రేస్ నేతలతో పెద్ద ఇబ్బందే కలగవచ్చునని చెప్పవచ్చును. ఇప్పటికే పలువురు నేతలు పోటీ చేసేందుకు ఆసక్తితో ఉన్నవారు పోటీ చేసేందుకు ముందుకు రావడంతో గ్రామాల్లో కాంగ్రేస్ మధ్యనే అధికంగా వర్గపోరు ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మండలంలో 22 గ్రామపంచాయతీల సర్పంచ్ ఎన్నికలు ఎంపిటిసి ఎన్నికలు జెడ్పిటిసి ఎన్నిక నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ కోసం ఎదురుచూస్తున్న కాంగ్రేస్ నేతల్లో రిజర్వేషన్ల నియామకం తర్వాత గ్రూపు రాజకీయాలు ఊపందుకున్నాయి. పార్టీ ఏదైనా గెలిచి తీర్చాల్సిందనే వాదన వారిలో బలంగా నాటకు పోతూ ఉంది. వైరా మండలంలో మండల పరిషత్ జెడ్పిటిసి రెండు బిసి కావడంతో పాటు స్థానిక పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు నేపద్యంలో అధికార కాంగ్రేస్‌లో వర్గపోరు తప్పదనే వినిపిస్తుంది. ఇప్పటికే పోటీ చేసేందుకు సై అంటే సై అని నేతలు అంటున్నారు. నోటిఫికేషన్ రాకముందే మీటింగ్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. మరోపక్క ఆర్థిక వనరులపై ఆందోళన కూడా నేతలను కుదిపేస్తుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నిధులు తలనొప్పిగా మారుతున్నాయి. ఏది ఏమైనప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో అధికార కాంగ్రేస్ పార్టీలో పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున ఆశావాహులు ముందుకు రావడం ఆ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారనుంది అన్నట్లు సమాచారం. దీనిపై ఆ పార్టీ పెద్దలు ఏ విధంగా స్పందిస్తారో ఎలా బుజ్జగిస్తారు అని వేచిచూడాల్సిందే.



# సమాజ మార్పుపై సాహిత్యం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** వికాస సాహిత్య వేదిక సమాజ మార్పుపై సాహిత్యమనే నినాదంతో పదేళ్లుగా కృషి చేస్తుందని ఒక పక్క సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో పక్క సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నదని సంస్థ బాధ్యులు నామవరపు కాంతేశ్వరరావు తెలిపారు. వికాస సాహిత్య వేదిక సమావేశం ఆదివారం ఖమ్మంలో బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాంతేశ్వరరావు మాట్లాడుతూ వికాస వేదిక సాహిత్య సంస్థ ఎందరినో వెలికి తీసి వెన్నుతట్టి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పదేళ్ల ప్రయాణంలో అనేక అటుపోట్లను అధిగమించి అగ్రగామిగా నిలవడానికి చాలా మంది సహకరించారన్నారు. రానున్న కాలంలో ప్రత్యేక సంచికలు, వర్ధమాన కవుల పరిచయం, ప్రముఖుల వ్యాసాలను పొందుపరుస్తూ సాహిత్య సభలు, సమావేశాలు నిర్వహించాలని సంస్థ భావిస్తుందన్నారు. అధ్యక్షులుగా గాజుల భారతి శ్రీనివాస్, కార్యదర్శిగా తిరునగరి శ్రీనివాసరావు, కోశాధికారిగా సునీత, గౌరవాధ్యక్షులుగా తులసి దాస్, ఉపాధ్యక్షులుగా మలిశెట్టి కృష్ణమూర్తి ఐలయ్య, నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కట్టేకోల చిన్న నర్సయ్య, నల్ల కృష్ణ, శైలజ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సాధనాల వెంకట స్వామినాయుడు, శంకర్‌రెడ్డి, వెంకటకృష్ణ, వీరభద్రం తదితరులు అభినందించారు.

# పంచాయతీకి కంప్యూటర్ ఉపకరణాలు అందజేత



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని పాపటపల్లి గ్రామ పంచాయతీకి కొనకంచి వెంకటప్పయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 36వేల విలువైన కంప్యూటర్ ఉపకరణాలను అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ స్కానార్, ప్రింటర్, జిరాక్స్ మిషన్లను బొడ్లపాటి సత్యనారాయణ, రమాదేవి, వంశీలు కార్యదర్శి నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొనకంచి రామచంద్రయ్య, చావా రామయ్య, నాగండ్ల భద్రయ్య, దుంపటి నగేష్, డా॥ బాబు, చెన్నబోయిన సైదులు, కొనకంచి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కంప్యూటర్ ఉపకరణాలను అందజేసిన వెంకటప్పయ్య కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

# రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి



**ప్రజాపక్షం/ కరకగూడెం :** రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని విజయ బ్లడ్ బ్యాంక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. బ్లడ్ బ్యాంక్ పినపాక బ్రాంచ్ ఇంచార్జి మెంతిని సాగర్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పినపాక ఏరియాలో రక్తం కావాల్సిన వారు తమను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. రక్తదానం అన్ని దానాల్లో కెల్లా గొప్పదని 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన ఆరోగ్యవంతులు ఎవరైనా నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. మనం రక్తదానం చేస్తే అది ఇంకొకరికి ప్రాణదానం అవుతుందని సాగర్ తెలిపారు. విజయ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఇప్పటికి 350 బ్రాంచీల ద్వారా రక్తదాన సేవలను అందిస్తున్నామన్నారు. రక్తదాతలు ఎవరైనా తమను సంప్రదించవచ్చునని తెలిపారు. రక్తం కావాల్సిన వారు రక్తదాతలు 9866957833ను సంప్రదించాలని కోరారు.

# సంజయ్‌కు గ్రామస్తులు సన్మానం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రూప్ 1లో ఉత్తమ ఫలితం సాధించి డిఎస్‌పిగా ఎంపికైన తుమ్మలపల్లి సంజయ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని బూడిదంపాడు గ్రామానికి చెందిన తుమ్మలపల్లి నర్సింహారావు ఉమాదేవి దంపతుల కుమారుడు తుమ్మలపల్లి సంజయ్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1లో ఉత్తమ ర్యాంకు సాధించి డిఎస్‌పిగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తుమ్మలపల్లి సంజయ్ తో పాటు తల్లిదండ్రులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ ప్రతిభ చూపి డిఎస్‌పిగా సంజయ్ ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. తాను ఏ స్థాయిలో ఉన్న గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ శాస్త్రీయ ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తి



**- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరులను విస్మరిస్తున్న కేంద్రం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**
**- సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగత్‌సింగ్ 118వ జయంతి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దేశ ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యం వైపు నడిపించిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తి దాయకం అని, ఆయన శాస్త్రీయ ఆలోచనలు ఆచరిస్తూ యువత మేల్కోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో భగత్‌సింగ్ 118వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలూత సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాషా మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలు పునికిపుచ్చుకుని జాతియోద్యమాలను నడిపించాడని, భగత్ సింగ్ తన రచనల్లో నేను నాస్తికుడిని ఎందుకు ? వంటి వ్యాసాల ద్వారా కేవలం దేశభక్తి మాత్రమే కాక శాస్త్రీయ దృక్కోణం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన కట్టుబాటు స్పష్టంగా తెలియ జేస్తాయన్నారు. తాను ఉరికంబం ఎక్కే ముందు సైతం లెనిన్ రచనలు చదివేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన నికార్సైన దేశభక్తుడని అన్నారు. స్వతంత్ర్య పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు దేశం కోసం ప్రాణాలర్పించిన వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మోడి పాలన నాటి బ్రిటీషర్ల, రజాకార్ల పాలనను తలపిస్తోందని, చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. మరో ప్రక్క ప్రభుత్వం సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో హిట్లర్ పాలనను తలపిస్తున్న మోడి పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్‌సింగ్ జయంతి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్వాతంత్ర ఉద్యమ కారుడు సర్ధార్ భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఆదివారం అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలూత చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూనూగు మీసాలతో రెండుపదుల వయస్సులోనే దేశ స్వతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడారని చెప్పారు. సమాన విద్యా, ఉపాధి అవకాశాలు లభించాలంటే భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలోని పాలకులు యువతను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంజాల సృజన్ వినయ్, ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్‌కమల్, నాయకులు హార్మన్, కళ్యాణ్, మహేష్, వరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో నిరంతర విద్యుత్ సరఫరా



**-విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి**

**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండల పరిధిలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు తగు చర్యలు తీసుకున్నట్లు ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు. ఆదివారం బోనకల్ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నూతన బ్రేకర్స్‌ను ఎస్ఈ శ్రీనివాస చారి చార్జ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుంచి బోనకల్ సబ్ స్టేషన్‌కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్ కు ప్రత్యామ్నాయంగా ఇన్ అండ్ అయిట్ గోయింగ్ లైన్స్ పెద్దగోపతి 132కెవి సబ్ స్టేషన్ నుంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుంచి 33కెవి లైన్స్ పాలడుగు క్రాస్ రోడ్డు నుంచి బోనకల్ సబ్ స్టేషన్ వరకు సుమారు 6.5 కిలోమీటర్లు నూతన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేశామన్నారు. దీని వల్ల మధిర 132కెవి సబ్ స్టేషన్ నుంచి బోనకల్ సబ్ స్టేషన్‌కు సరఫరా అయ్యే విద్యుత్ లైన్లలో ఏమైనా అంతరాలు ఏర్పడిన తక్షణం ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి సబ్ స్టేషన్ నుంచి బోనకల్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. బోనకల్ సబ్ స్టేషన్ నుంచి జానకిపురం, మోటామర్రి, సిరిపురం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు కూడా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్‌ను అందించేలా సుమారు రూ. 70 లక్షల వ్యయంతో తగు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్‌కుమార్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్థానిక ఐడిఓసిలో బతుకమ్మసంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఇంటర్మీయట్ విద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక అన్నారు. వెన్నముద్దల బతుకమ్మ వేడుకలో భాగంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలుచేసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిఇసిఇఓ అన్నామని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ములకలపల్లి ప్రిన్సిపల్ కల్పన, విద్యాశాఖాధికారి కార్యాలయం సిబ్బంది, కస్తూర్బా గాంధీ విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** భగత్‌సింగ్ స్ఫూర్తితో అవినీతి అక్రమాలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్ తెలిపారు. మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో ఆదివారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతల రమేష్ మాట్లాడుతూ తెల్లదొరలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ వీరోచిత పోరాటం చేశారన్నారు. స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ఉరికంభాన్ని ముద్దాడిన విప్లవ పోరాట యోధుడని కొనియాడారు. హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్‌లో చేరి దానికి అనుబంధంగా భారత్ నవ జవాన్ సభను స్థాపించి దేశంలోని యువతకు స్వాతంత్ర్యం యొక్క ఆవశ్యకతను నూరిపోశారన్నారు. బిజెపి పార్టీకి నిజమైన దేశభక్తి, జాతీయ భావాలు ఉంటే భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో పాలకుల విధానాలపై యువత పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్ పాషా, యాసిన్, సుల్తాన్, రోహిత్‌రెడ్డి, రవికిరణ్, రఘువర్మ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు బతుకమ్మ ను ఎత్తుకుని ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేశ్వరపురం, బైరవునిపల్లి, చెరువుమాధారం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని కట్టలమ్మ చెరువు దగ్గర ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, మల్లెబోయిన శీరిష, మాదాసు ఆదాం, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గి, పెరిగిన గోదావరి..!

**- మొదటి ప్రమాద హెచ్చరిక మళ్లీ జారీ**

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం వద్ద గోదావరి దోబూచులాడుతోంది. గత వారం రోజులుగా ఎగువన పడుతున్న వర్షాలతో వాగు వంకలు పొంగి నదిలో కలవడంతో గోదారికి వరద తాకిడి పెరిగింది. ఇదే క్రమంలో గత మూడు రోజులుగా నదీ ప్రవాహం పెరుగుతూ తగ్గుతూ వస్తోంది. శనివారం ఉదయం 46 అడుగుల దాటిన వరద క్రమంగా తగ్గుతూ రాత్రి 43 అడుగుల దిగువకు ప్రవహించడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. కాగాఆదివారం సాయంత్రం తిరిగి 43 అడుగులకు చేరుకోవడంతో మరో సారి తొలి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సెక్టోరియల్ అధికారులంతా వారికి కేటాయించిన ప్రదేశాల్లో విధులు సమక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో స్నానఘట్టాల వద్ద గజీతగాళ్లు సిద్ధంగా ఉండాలని, మర పడవలను సిద్ధం చేసుకోవాలని, లైఫ్ జాకేట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. చేపలు పట్టేందుకు మత్స్యకారులు నదీలోకి వెళ్లరాదని ఆదేశించారు.



## రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్‌కు తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రంలో బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన కైలాసపు రేణుకుమార్ (40) అనే ఫోటోగ్రాఫర్ ఆదివారం బైక్ పై వెళ్తుండుగా... రామాలయం దేవాలయం సమీపంలో అదుపు తప్పి రోడ్డు పై పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

